విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 21, జూలై 2025

పథకాల పేరుతో మోసం

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య

విశాలాంధ్ర - డోన్ : రాష్ట్రంలో గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నవరత్నాల పేరుతో ప్రస్తుత కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక కొండపేట బీసీ హాస్టల్ నుండి రాధాకృష్ణ స్కూల్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం సిపిఐ కొండపేట1,2 శాఖల మహాసభను శాఖ కార్యదర్శులు చంద్రశేఖర్ మద్దయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పి.సుంకయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. డోన్ పట్టణంలో ఈనెల 30, 31న జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ డోన్ పట్టణ కార్యదర్శి మోట రాముడు, మండల కార్యదర్శి బి నారాయణ, పట్టణ సహాయ కార్యదర్శులు ఎస్ కె రామమోహన్, ఎం.పుల్లయ్య ఏపీ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు వాసు, జిల్లా నాయకులు కోయిలకొండ నాగరాజు ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు అన్వర్, అబ్బాస్ ఏపీ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ నూతన శాఖ కార్యదర్శులు, సహాయ కార్యదర్శుల ఎన్నిక : కొండపేట 1, శాఖ కార్యదర్శి ఎం.రామ్మోహన్ సహాయ కార్యదర్శులు ఎస్ జులేఖ, ఎస్ గౌండ ఖాజా హుస్సేన్ కొండపేట 2, శాఖ కార్యదర్శిగా బి.మద్దయ్య సహాయ కార్యదర్శులు వనం లక్ష్మీదేవి, నారాయణ ఎన్నికయ్యారు.

ఉద్యోగులకు ఇచ్చిన హామీలపై స్పందించాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలపై స్పందించాలని ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి యం. అజాంబేగ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డోన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బదిలీపై వెళ్లిన ప్యాపిలి మండల ఉపాధ్యాయులు చెన్నపరెడ్డి, హాజీ మస్తాన్ వలీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి యం.అజాంబేగ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎలాంటి ప్రయోజనం లేని పిఆర్ సీని బలవంతంగా అమలు చేసి, ప్రజలలో ఉద్యోగుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయడం, ఉద్యోగులు అవసరాలకు పొదుపు చేసుకొన్న జిపిఎఫ్, ఎపిజిఎల్ఐ సొమ్ములను దారిమళ్లించి వేధించడం, కరువు భత్యాలు, సరెండర్ లీవు గురించి అడిగే నాయకులపై తప్పుడు కేసులలో ఇరికించడం వంటి చర్యలతో ఉద్యోగులు విసిగిపోయారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటులో ఉద్యోగుల పాత్ర క్రియాశీలకమన్నారు. ఈ ప్రభుత్వం కూడా మ్యానిఫెస్టోలో ఉద్యోగులను అన్నివిధాలా అదుకొంటామని హామీఇచ్చి సంవత్సరం పాలన పూర్తయినా ఎలాంటి ప్రకటన లేకపోవడంతో ఉద్యోగులలో అసంతృప్తి నానాటికి పెరిగిపోతుందన్నారు. విద్యా రంగంలో సంస్కరణలు చెయ్యాలంటే ముందు విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని, అదేవిదంగా డిఎస్ సీ నియామకాలు త్వరగా పూర్తి చేసి ఉపాధ్యాయుల కొరత తీర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఇక్బాల్ బాషా, ఉపాధ్యాయ వాణి రాష్ట్ర సంపాదక సభ్యుడు సురేష్ బాబు, రాష్ట్ర కౌన్సిలర్ వెంకట నాయక్, సీనియర్ నాయకులు మౌలాలి, ప్యాపిలి, ధోన్ మండల నాయకులు చంద్రమౌళి, రాంప్రసాద్, డా. దేవేంద్రప్ప, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

జేసీ ప్రభాకర్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలి

రంగనాయుడు డిమాండ్..

విశాలాంధ్ర - బేతంచర్ల : అనంతపురం జిల్లా పంచాయతీ అధికారి టి.నాగరాజునాయుడు పట్ల అనుచితంగా ప్రవర్తిస్తూ నానా దుర్భాషలాడిన తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు డిమాండ్ చేశారు. స్థానిక బేతంచెర్ల సీపీఐ కార్యాలయంలో మండల కార్యదర్శి భార్గవ్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న జిల్లా అధికారి పట్ల జేసీ ప్రవర్తించిన తీరును చూస్తే రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు సుపరిపాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు. ప్రస్తుత అనంతపురం జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు గతంలో బేతంచర్ల ఎంపీడీవో గా పనిచేసి ప్రజల మన్ననలను పొంది పేద, బడుగు,బలహీన వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు సేవలు అందించడంలో అపారమైన కృషి చేశారని,చదువుకునే నిరుపేద విద్యార్థులకు తన వంతు సహకారం అందిస్తూ ఒక అధికారిగా సమాజంలో మంచి గుర్తింపు పొందిన జిల్లా స్థాయి అధికారిని నానారకలుగా మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ఇలాంటి సంఘటనలు చూసి భవిష్యత్తులో నాయకులు ఏం నేర్చుకోవాలని ప్రశ్నించారు.జేసీ ప్రభాకర్ రెడ్డిపై ప్రభుత్వం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, డి.దస్తగిరి, పట్టణ కార్యదర్శి పి.నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, సీపీఐ నాయకులు సోమన్న, శ్రీరాములు,నాయకులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ

విశాలాంధ్ర - డోన్ రూరల్ : బాబు షూరిటీ...మోసం గ్యారంటీ శ్రీరాములు అన్నారు. ఆదివారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో డోన్ పట్టణ, మండలం విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, సంపద సృష్టిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలను మోసం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రాజ్ కుమార్ ,నంద్యాల జిల్లా వాలంటీర్ విభాగం అధ్యక్షుడు పోస్ట్ ప్రసాద్ ,జిల్లా ఉపాధ్యక్షులు కురుకుంద హరి ,మండల అధ్యక్షుడు సోమేష్ యాదవ్ , మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రామచంద్రుడు , కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నేడు అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం

విశాలాంధ్ర-డోన్ : డోన్ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో అగ్రిగోల్డ్ ఏజెంట్స్, కస్టమర్స్ బాధితుల సమావేశం సోమవారం నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి కర్నూలు జిల్లా అగ్రిగోల్డ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్. మల్లికార్జున ప్రకటనలో ఆదివారం కోరారు. ఈ సమావేశానికి సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, అగ్రిగోల్డ్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవఅధ్యక్షులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, అగ్రిగోల్డ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి రావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు పాల్గొంటారని తెలిపారు. కావునా అగ్రిగోల్డ్ బాధితులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశం జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

నేడు సొసైటీ చైర్మన్‌గా మూర్తు జావలి ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - నందికొట్కూరు : నియోజకవర్గంలోని వ్యవసాయ సహకార సంఘం సొసైటీలకు త్రిసభ్య కమిటీ నామినేటెడ్ పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 468 సొసైటీలకు చైర్మన్‌లతో పాటు మరో ఇద్దరు సభ్యులను నియమిస్తూ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కార్యాలయం నుంచి జీవో విడుదలైంది. అందులో నందికొట్కూరు నియోజకవర్గంలో 5సహకార సంఘం సొసై టీలకు త్రీమెన్ కమిటీలను నియమించారు. నందికొట్కూరు సహకార సంఘం సొసైటీ చైర్మన్ ఎస్.ముర్తుజావలి, సభ్యులుగా కె.మద్దిలేటి, బి.నారాయణ ఎన్నికయ్యారు. నేడు చైర్మన్, డైరెక్టర్‌లు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మూర్తు జావలి మొదటి నుంచి మాండ్రకు విధేయుడు. 2014నుంచి 2019వరకు నందికొట్కూరు మున్సిపా లిటీలో 5వార్డు కౌన్సిలర్‌గా ఉన్నారు. ఐటీడీపీ నందికొట్కూరు కన్వీనర్‌గా పనిచేశారు. టీడీపీలో కీలక పాత్ర పోషించారు. ఆయన నియామకం పట్ల పలువురు టీడీపీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. మిడ్తూరు మండలంలోని పీరాసాహెబ్ పేట సహకార సంఘం సొసైటీ చైర్మన్ ఆర్.వెంకటేశ్వరరెడ్డి, సభ్యులుగా ధనుంజయరెడ్డి, డి.అబ్దు ల్లాలు, కొత్త పల్లి మండలం నాగంపల్లి సొసైటీ చైర్మన్ బీసక్కగారి నాగేశ్వరావు, సభ్యులుగా రాధాకృష్ణ రెడ్డి, జె.హుసేన్ నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇప్పటికే పగిడ్యాల, పాములపాడు మండలం మద్దూరు సొసైటీ చైర్మన్లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డిలు హాజరుకానున్నారు.

బేస్ బాల్ అసోసియేషన్ ట్రెజరీగా పుల్లయ్య

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: జిల్లా ట్రెజరీగా పీఈటీ పుల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర బేస్ బాల్ అసోసియేషన్ లీగల్ అడ్వైజర్ అండ్ వైస్ ప్రెసిడెంట్ మాధవ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లికా ర్జున రెడ్డిలు ఓ ప్రకటనలో ఆదివారం తెలిపారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం చాగల మర్రి గ్రామంలో జరిగినటువంటి రాష్ట్ర బేస్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి జనరల్ బాడీ కార్యవర్గ సమావేశంలో నంద్యాల జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా చైర్మన్ షేక్ బాబూలాల్ నంద్యాల జిల్లా నూతన అధ్యక్షుడు షేక్ షబ్బీర్ అహ్మద్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా ట్రెజరీగా పీఈటీ పుల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

వాహన దారులు అన్ని పత్రాలు ఉంచుకోండి

విశాలాంధ్ర - వెలుగోడు : వాహన దారులు బండి కీ సంబంధించిన అన్ని ధ్రువ పత్రాలు దగ్గర ఉంచుకోవాలని, లేకపోతే జరిమానా తప్పదని ఎస్ఐ సురేష్ తెలిపారు. పట్టణంలోని టిడిపి కార్యాలయం వద్ద ఆదివారం ఎస్ఐ వాహనాల తనిఖీ నిర్వహించారు. డ్రైవింగ్ లైసెన్స్, బండికీ సంబంధించిన సరియైన పత్రాలు లేని యెడల జరిమానా విధించడం జరిగింది. వాహనదారులు అతి వేగం నడపకుండా జాగ్రత్త వహించాలని, మద్యం సేవించి వాహనం నడప రాదని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

అవుకు సీపీఐ కార్యదర్శిగా నాగాంజనేయులు

విశాలాంధ్ర - అవుకు : బనగానపల్లె నియోజకవర్గం అవుకు సిపిఐ కార్యదర్శిగా అవుకు పట్టణానికి చెందిన నాగాంజనేయులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నాగాంజనేయులు మాట్లాడుతూ తనను అవుకు కార్యదర్శిగా నియమించినందుకు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమన్న నంద్యాల పట్టణ సెక్రటరీ శ్రీనివాసులు, ఏఐటియుసి నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలకృష్ణ, శానిటైజర్ వర్క్ సెక్రటరీ శీలమ్మ, ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మీదేవి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి శివయ్యలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అన్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని అన్నారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలి : సీపీఐ

విశాలాంధ్ర - డోన్: భారత కమ్యూనిస్టు పార్టీ మిద్దె పల్లె గ్రామ శాఖ మహాసభలు ఘనంగా నిర్వహించారు. సభ అధ్యక్షులుగా శాఖ కార్యదర్శి గౌరమ్మ పెద్దయ్య అధ్యక్షత వహించారు. మహాసభల సందర్భంగా పార్టీ అరుణ పతాకాన్ని సీనియర్ నాయకుడు జనార్దన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాధాకృష్ణ ,సిపిఐ మండల కార్యదర్శి నారాయణ,జిల్లా సమితి సభ్యులు పులి శేఖర్, సహాయ కార్యదర్శి హుస్సేన్ పీరా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు చెట్లు స్థలాలుతో పాటు ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగిందనీ, ఇంతవరకు కూడా వాటిని అమలు చేయకపోవడం బాధాకర విషయం అని, పేద ప్రజలకు ఇప్పటికే న్యాయం చేసేంతవరకు సీపీఐ పోరాటడానికి సిద్ధమే అని వారు హెచ్చరించారు. నూతనంగా శాఖకౌన్సిల్ సభ్యులను 9 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన శాఖ కార్యదర్శిగా వసుంధరయ్యను సహాయ కార్యదర్శిగా రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు

జాతీయ స్కూల్ చెస్ టోర్నమెంట్‌కు రాష్ట్ర జట్టు ఎంపిక

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో ఆదివారం స్థానిక నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ ప్రారంభమై ఒది. రాష్ట్ర చెస్ సంఘం నిర్వాహక కార్యదర్శి, నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామ సుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ చదరంగం మేధాశక్తిని పదును పెట్టే క్రీడ అని, క్రీడాకారులలో ఏకాగ్రతను ఇనుమడింప చేస్తుందన్నారు. విద్యార్థులను చదువుతోపాటు క్రీడలలో ప్రోత్సహించాలని తల్లిదండ్రులను, విద్యా సంస్థల నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ నెరవాటి కృష్ణ సాయి రోహిత్, లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ పి.వి.సుధాకర్ రెడ్డి, రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ సుబ్బయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, భాస్కర రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్,నేషనల్ ఆర్బిటర్ గోవింద జీయర్,జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజా చక్రవర్తి, టోర్నమెంట్ కోఆర్డినేటర్ సుజాత, వివిధ జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో వచ్చిన క్రీడాకారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

23న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనం నందు ఈనెల 23వ తేదీన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఎంపీపీ నాగవేణి అధ్యక్షతన మండల సమావేశం జరుగుతుందని తెలిపారు. ఆయా మండల శాఖ అధికారులు వారి శాఖల తాజాప్రగతి నివేదికను సమావేశానికి మూడు రోజులు ముందుగా ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని కోరారు. మండలంలోని ఎంపీటీసీ, ఆయా గ్రామాల సర్పంచులు, మండల శాఖ అధికారులు,పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా మండల సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలని తెలిపారు.

భగవాన్ సత్యసాయి సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: భగవాన్ సత్యసాయి బాబా మానవాళికి అందించిన సేవలు చిరస్మరణీయమని ఆయన భక్తులు కొనియాడారు. భగవాన్ పుట్టపర్తి సాయిబాబా జన్మదినం నవంబర్ 23న జరగనున్న సందర్భంగా వంద రోజులు పండుగ కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులు ప్రతిరోజు సాయిబాబా మందిరంలో పూజా కార్యక్రమాలతో పాటు భజన కార్యక్రమలను చేపట్టారు. ఆదివారం సాయిబాబా మందిరంలో భగవాన్ సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం కోవెలకుంట్ల పట్టణంలోని వీధుల గుండా ప్రేమ ప్రవాహిని రథంపై సత్యసాయి ప్రతిమను ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తి కీర్తనలు, మహిళ భక్తులు చేపట్టిన కోలాటం పలువురిని అలరించాయి. అడుగడుగునా భక్తులు సత్యసాయిబాబాకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి బాబా మందిరం నిర్వాహకులు ప్రముఖ వైద్యుడు డాక్టర్ శివారెడ్డి , ఎల్ఐసి రంగారెడ్డి , శంకర్ రెడ్డి , శివరామిరెడ్డి లతో పాటు పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

రైతు బజార్ ఎందుకో..?

విశాలాంధ్ర - వెలుగోడు : ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన పథకాలు వారి దరికి చేరడం లేదు. వెలుగోడు పట్టణంలో రోఖియాబి దర్గా ఎదురుగా లక్షలాది రూపాయలతో రైతు బజార్ నిర్మించారు. కానీ సంవత్సరం దాటిపోయిన ప్రజలకు ఉపయోగము లేకుండా, నిరుపయోగంగా ఉంది. వెలుగోడు పట్టణంలో ప్రతి సోమవారం కూరగాయల సంత మార్కెట్ ను ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేశారు. సిమెంట్ రోడ్డుపై, ప్రధాన రహదారిపై వ్యాపారస్థులు కూరగాయలు పెట్టుకోవడం వల్ల ట్రాఫిక్‌కు ఇబ్బందిగా మారింది. ప్రతి సోమవారం ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుంది. కానీ పోలీసులు కానీ, పంచాయతీ కార్యదర్శి కానీ ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలంటే సంత మార్కెట్ ను రైతు బజార్ కు మార్చాల్సిన అవసరం ఉంది. ఈ రైతు బజార్ మార్కెట్ యార్డు ఆధీనంలో ఉన్నట్లు సమాచారం. మరి గ్రామ కార్యదర్శి వారితో సంప్రదించి రైతు బజార్‌ను ప్రారంభించి, ప్రజలకు ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

యదేచ్ఛగా స్మశాన వాటిక కబ్జా..

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామంలో సుమారు 100 కుటుంబాలకు పైగా మాదిగ పేటకు సంబంధించిన స్మశాన వాటికను కొందరు వాగు ఆక్రమణదారులు కబ్జా చేస్తున్నట్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు మాదిగ పేట వాసులు ఆదివారం ఫిర్యాదు చేశారు. గ్రామంలోని 345,631, సర్వే నెంబర్లో గ్రామం పుట్టినప్పటి నుండి సుమారు 1000 సంవత్సరాలుగా మరణించిన వారిని అక్కడ పూడ్చుకొంటూ సమాధులు నిర్మించుకుంటూ దహన సంస్కారాలు చేస్తూ స్మశాన వాటికను నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. నేడు యర్రగుంట్ల గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు వాగులో నిర్మాణాలు చేపట్టి ఆక్రమించుకోవడమే కాకుండా మాదిగ పేటకు చెందిన స్మశాన వాటికను సైతం ధ్వంసం చేస్తున్నారని దౌర్జన్యంగా కబ్జా చేస్తున్నారని పేర్కొన్నారు. స్మశాన వాటిక స్థలంలో సమాధులు తొలగించారని చెట్లు నేలకుల్చారని. ఈ క్రమంలో అస్తిపంజరాలు సైతం బయటపడ్డాయని ఆక్రమణకు అన్యాయానికి కబ్జాకు కారణమైన పై వ్యక్తులపై చర్యలు తీసుకొని వాగు లో నిర్మించిన నిర్మాణాలను తొలగించి, స్మశాన వాటిక కబ్జా కాకుండా తక్షణమే చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు.

శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : శాంతిభద్రతల పరిరక్షణ, నేరం నియంత్రణలో భాగంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించాలని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు ఆదివారం తెల్లవారుజామున ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ సూచనలతో ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పరిధిలో కొలిమిగుండ్ల, ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాచేపల్లి గ్రామం నందు రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు లేని 12 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం రౌడీ షీటర్లు, అనుమానితులు, నేర చరిత్ర గల వారి ఇల్లులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన పోలీసులు అనుమానితుల వేలిముద్రలను మొబైల్ సిస్టం చెక్ డివైస్ ద్వారా పరిశీలించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామనీ హెచ్చరించారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.

విజయ్ భాస్కర్‌ను పరమార్శించిన మాజీ సర్పంచ్

విశాలాంధ్ర - బనగానపల్లె : పట్టణంలోని బీసీ గురెడ్డి కాలనీ నందు నివాసం ఉంటున్న టిడిపి కార్యకర్త విజయ భాస్కర్ రెడ్డి ఐదు రోజుల క్రితం బైక్ పై వెళ్తూ కొత్తపేట గ్రామ సమీపంలో రహదారిపై క్రింద పడి చేతికి గాయం అవ్వడంతో నంద్యాల ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆదివారం ఈ విషయం తెలుసుకున్న పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి విజయభాస్కర్ రెడ్డి నివాసంలో పరమార్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాఘవ, వార్డ్ నెంబర్ అల్తాఫ్, గోపాల్, జి.హరి కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాభివృద్ధికి కృషి చేస్తాం..

విశాలాంధ్ర - చాగలమర్రి : గ్రామీణ ప్రాంతాలలో క్రీడ లు అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేసి సహాయ సహకారాలు అంది స్తామని ఉమ్మడి కర్నూలు జిల్లా బేస్‌బాల్ అసోసియే షన్ చైర్మను షేక్ బాబు లాల్,చక్రం షబ్బీర్‌లు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీల్లో విజేతలైన నంద్యాల జిల్లా క్రీడాకారుల అభినందన సభ రాష్ట్ర బేస్‌బాల్ సంఘం కార్యదర్శి మల్లికార్జునరెడ్డి,లీగల్ అడ్వైజర్ మాధవరావు ల ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల సత్యసాయి జిల్లా కదిరి పట్టణంలో జరిగిన రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీల్లో నంద్యాల జిల్లా జట్టు అత్యంత ప్రతిభ కనబరచి విజేతలుగా నిలిచి కప్పుతో పాటు బంగారు పతకాలు సాధించారన్నారు. అనంతరం జిల్లా జట్టు క్రీడాకారులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమణలో జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శులు రమణయ్య, సుబ్బయ్య,వివిద జిల్లాల అసోషియేషన్ కార్యదర్శులు నాయక్, నవీన్ కుమార్ రెడ్డి,పెద్దిరెడ్డి,నారాయణరెడ్డి,జిల్లా పిఈటిల సంఘం అధ్యక్షుడు నాగేంద్ర, వైసీపీ నాయకులు ముల్లా ఖాదర్‌బాష, షబ్బీర్,పెయింటర్ షరీఫ్,గేట్లమాబు బ్రాందీన్,గౌస్‌పీర్,ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి,షేక్షా,వివిధ పాఠశాలల వ్యాయామ సంచాలకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన డబ్బులు అడిగితే కడ తేర్చారు

హత్య చేసి లొంగిపోయిన యువకులు

విశాలాంధ్ర-పాణ్యం : ఆర్థిక లావాదేవీలతో ఒక వ్యక్తిని దారుణంగా హత్య చేసిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల మేరకు నంద్యాల పట్టణం బొమ్మల సత్రం కు చెందిన పరుచూరి అశోక్ చౌదరి ఫైనాన్స్ నిమిత్తం పాణ్యం గ్రామానికి చెందిన ముసుగు సుబ్బయ్యకు రూ. 60 లక్షల రూపాయలు ఇచ్చాడు. అశోక్ చౌదరి ఆదివారం రాత్రి సుబ్బయ్య కూల్ డ్రింక్ షాప్ దగ్గరకు వచ్చి తన ఇచ్చిన ఫైనాన్స్ డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగాడు.షాపులో సుబ్బయ్య లేకపోవడంతో అతని పెద్ద కుమారుడు ముసుగు సురేష్,అతని స్నేహితుడు సల్కాపురం రమేష్ డబ్బుల విషయంలో అశోక్ చౌదరితో మాట మాటకు మాటకు మాట పెరిగింది సహనం కోల్పోయిన సుబ్బయ్య కుమారుడు సురేష్ స్నేహితుడు రమేష్‌తో కలిసి అశోక్ అశోక్ చౌదరిని దారుణంగా హత్య చేశారు. హత్య చేసిన సురేష్,రమేష్ వెంటనే పోలీస్ స్టేషన్లో లొంగిపోయారని,కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర - పాములపాడు : హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైఎస్ఆర్సిపి నందికొట్కూరు నియోజకవర్గ ఇన్చార్జి దారా సుధీర్ తెలిపారు. మండల కేంద్రమైన పాములపాడులో మండల వైసీపీ కన్వీనర్ తెలుగు నాగరాజు (టిఎన్ఆర్) అధ్యక్షతన వైసీపీ కార్యాలయంలో ఆదివారం బాబు షూరిటీ-మోసం గ్యారంటీ" కార్యక్రమంపై మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ధార సుధీర్ పాల్గొని ముందుగా బాబు షూరిటీ మోసం గ్యారెంటీపై ముద్రించిన కరపత్రాలను కార్యకర్తలతో కలిసి చేశారు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని,సంపద సృష్టిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలను మోసం చేశారని అన్నారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ గురించి ప్రజలకు తెలపాలని నాయకులకు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ నెంబర్ ఎస్ మృతి జావలి ఎంపిటిసిలు బషీర్ అహ్మద్, సురేష్,అబ్దుల్ జబ్బర్, మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ భాష, వైఎస్ఆర్సిపి మండలనాయకులు,శెట్టిశివలింగం, ప్రభాకర్,స్వామి దాసు, మున్నా కమలాకర్,రామకోటి నాయక్,శేషు, దర్గయ్య,మున్నా,యుగంధర్ రెడ్డి,చెలమారెడ్డి,పుల్లయ్య,రాజు,ఇబ్రహీం,ఆనంద్,కృపాకర్,వెంకటేష్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదవాలి : న్యాంతుల్లా

విశాలాంధ్ర - చాగలమర్రి : విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో, ఇష్టపడి విద్యాభ్యాసం సాగించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని మండల విద్యాశాఖ అధికారి న్యాంతుల్లా, అపుస్మా తాలుకా అధ్యక్షుడు అమీర్ భాషాలు తెలిపారు. పట్టణంలోని చైతన్య భారతి ఉన్నత పాఠశాలలో 2024-25 సంవత్సరంలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన పాఠశాల విద్యార్థుల అభినంద సభ కరస్పాండెంట్ మల్లికార్జున రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా పదో తరగతి ఫలితాల్లో 584/600 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచిన అంబికాశ్రీని,579/600 మార్కులు సాధించి మండలలో మూడవ స్థానంలో నిలిచిన కనీష్ తేజలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అపుస్మా కార్యదర్శి జబ్బార్,ఏఓ చంద్రకళ,శారద, చంద్రమౌళి, విశ్రాంత ఏఎస్ఐ వెంకటసుబ్బయ్య, హెచ్ఎం మహమ్మద్‌రఫి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చడంలో చంద్రబాబు విఫలం

విశాలాంధ్ర - ప్యాపిలి : టిడిపి అధికారంలోకి రాకముందు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల హామీలు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని హామీలు ఇచ్చి దాదాపు సంవత్సరం పూర్తయిన ఇప్పటివరకు పథకాలు నెరవేర్చడంలో ఘోరంగా విఫలమయ్యారని వైసిపి నాయకులు మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, బోరెడ్డి పుల్లారెడ్డి, కృష్ణమూర్తి, రామ చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక వైసీపీ కార్యాలయం ఎదుట మండల విస్తృత స్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన ఇప్పటివరకు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో విఫలం చెందారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బోరెడ్డి కృష్ణారెడ్డి, నాగభూషణ్ రెడ్డి, రాజా మురళి, బోరెడ్డి రాము, జంగం చంద్రశేఖర్, సుంకయ్య, కమతం భాస్కర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

చెరువు పల్లె గ్రామ కార్యదర్శిగా రామాంజనేయులు

విశాలాంధ్ర - బనగానపల్లె : మండల పరిధిలోని చెరువుపల్లె గ్రామంలో సీపీఐ మండల కార్యదర్శి శివయ్య, సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు ఆధ్వర్యంలో సీపీఐ గ్రామ శాఖను ఎంపిక చేయడం జరిగింది. గ్రామ శాఖ కార్యదర్శిగా రామాంజ నేయులు సహాయ కార్యదర్శులుగా లక్ష్మీ మద్దిలేటి, రమేష్ సభ్యులుగా సుభాష్, నాగ శేఖర్, హుస్సేన్నా, సుబ్బరాయుడు, బాలకులై, కె.ఆంజనేయులు, వెంకటరమణ, హుస్సేన్ య్య కలిపి 11 మందితో గ్రామ శాఖ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మద్దిలేటి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రిస్వామి, ఏఐఎస్ఎఫ్ బనగానపల్లి చందు, నాగార్జున పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

నగరంలో కదం తొక్కిన రెడ్ షర్ట్ వాలంటీర్లు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : సీపీఐ 24వ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య పిలుపునిచ్చారు. ఆదివారం దేవ నగర్ రైల్వే గేట్ దగ్గర ఉన్న గుడ్ షెఫర్డ్ స్కూల్ నుండి కర్నూల్ కలెక్టర్ కార్యాలయం వరకి విద్యార్థి యువజన మహిళా సంఘాల ఆధ్వర్యంలో జనసేవ దళ్ కవాతు నిర్వహించారు. అనంతరం కర్నూల్ కలెక్టర్ కార్యాలయం దగ్గర జనసేవ దళ్ కార్యకర్తలను ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో 100 సంవత్సరాల చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీ దేశంలో అనేక ఉద్యమాలు నడిపి భూమి కోసం భుక్తి కోసం సాయుధ పోరాటాలు నడిపి లక్షల ఎకరాలు భూమిని పేద ప్రజలకు పంచిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అలాంటి కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల పూర్తవుతున్న సందర్భంగా ఖమ్మం జిల్లాలో లక్షలాదిమందితో శత జయంతి ఉత్సవాలు డిసెంబర్ 25న నిర్వహించడం జరుగుతుందని అలాంటి ఉత్సవాల విజయవంతం కోసం విద్యార్థి యువజన మహిళా సంఘాల నాయకులు కార్యకర్తలు జనసేవ దళ్ కవాతులో తర్ఫీదు పొంది ఉత్సవాలన జయప్రదం చేయడమే కాకుండా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సేవా కార్యక్రమాలకు ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మాట్లాడుతూ 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీ కర్నూలు జిల్లా 24వ మహాసభలు ఆగస్టు 9,10 ,11 తేదీల్లో ఒకప్పటి ఆంధ్రుల రాజధాని కర్నూల్ నగరంలో నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభలకు మొదటి రోజున వేలాది మందితో ర్యాలీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ర్యాలీలో వేలాదిగా పాల్గొనే ప్రజలను క్రమశిక్షణతో ర్యాలీ జరిగే విధంగా జనసేవ దళ్ కార్యకర్తలకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణతో పాటు అనేక మంది రాష్ట్ర నాయకులు ,జిల్లా నాయకులు పాల్గొని మూడు రోజులపాటు జిల్లా సమగ్ర అభివృద్ధిపైన జిల్లాలో పెండింగ్లో ఉన్న సాగు తాగునీటి ప్రాజెక్టుల పైన జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటుచేసి యువతకు ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా ఉద్యమ కార్యచరణ రూపొందించడానికి సిపిఐ 24 మహాసభలు చర్చా వేదిక కానున్నాయన్నారు. ఈ మహాసభల్లో అధిక సంఖ్యలో సిపిఐ కార్యకర్తలు ప్రజా సంఘాల నాయకులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.లెనిన్ బాబు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప, జిల్లా మహాసభల ఆహ్వాన సంఘ అధ్యక్షులు కె .జగన్నాథం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కారుమంచి, విరుపాక్షి, జి.చంద్రశేఖర్, నగర సహాయ కార్యదర్శి సి.మహేష్, జిల్లా సమితి సభ్యులు, సుదర్శన్, రామంజి, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గిడ్డమ్మ, నగర అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్రమ్మ, భారతి ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, జిల్లా ఆఫీస్ బేరర్స్ రాజీవ్, రమేష్, హనుమేష్, రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సోమన్న, షాపీర్ భాష, జిల్లా ఆఫీస్ బేరర్స్ రంగస్వామి, థామస్, శరత్, నగర అధ్యక్ష కార్యదర్శులు అభిషేక్, అశోక్ నగర అధ్యక్షులు నాగరాజు నగర నాయకులు అఖిల్, పెద్దయ్య, అంజిత్ గౌడ్, మహిళలు రేణుకమ్మ, పావని, కోటమ్మ, మునెమ్మ, సోఫియా, ఆశా బేగం, వెంకటేశ్వరమ్మ, సులోచనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకులు నోరు అదుపులో పెట్టుకోండి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : వైసీపీ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని టీడీపీ కార్పొరేటర్లు హెచ్చరించారు. ఆదివారం మౌర్య ఇన్‌లోని రాష్ట్ర మంత్రి టిజి భరత్ కార్యాలయంలో రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీ ఖాన్, కార్పొరేటర్లు పరమేష్, లతీఫ్, జకియా అక్సారీ, పద్మలతా రెడ్డి, ఫరాజ్ ఖాన్, క్రాంతి కుమార్, రవణమ్మ, నాయకులు మెహబూబ్ ఖాన్, అబ్బాస్, తదితరులు మీడియాతో మాట్లాడారు. రెండు రోజుల క్రితం నగరంలోని 10వ వార్డు టిడిపి ఇంచార్జి మెహబూబ్ ఖాన్‌పై.. వైసీపీ కార్పొరేటర్ యూనుస్, జావీద్‌లు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటన అనంతరం మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ మంత్రి టి.జి భరత్ రౌడీలను ప్రోత్సహిస్తున్నారని వ్యాఖ్యలు చేయడంపై వీరు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎస్వీ మోహన్ రెడ్డియే రౌడీలను తయారు చేస్తున్నారన్నారు. రౌడీయిజం చేస్తున్న కార్పొరేటర్ యూనుస్‌ను మందలించాల్సిందిపోయి. మంత్రి టిజి భరత్‌పై బురదజల్లడం సరైంది కాదన్నారు. వైసీపీ వార్డు కార్యాలయాన్ని వాళ్లే ధ్వంసం చేసుకొని మాపై నిందలు వేస్తున్నారని అన్నారు. కర్నూలును పద్ధతి ప్రకారం అభివృద్ధి చేసుకుంటూ వెళుతుంటే దాడులతో అడ్డుకొని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చెప్పారు. ఏడాదిలో సీఎం చంద్రబాబు నాయుడు ప్రజల కోసం సంక్షేమం, అభివృద్ధి ఎంతో చేశారన్నారు. ఇష్టానుసారంగా మాట్లాడిన వైసీపీ నేతలు తక్షణమే సీఎం చంద్రబాబు నాయుడుకి, మంత్రి టిజి భరత్‌కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి టి.జి భరత్ పార్టీలతో సంబంధం లేకుండా కర్నూలును అభివృద్ధి చేస్తున్నారన్నారు. గతంలో వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో తమ తెలుగుదేశం పార్టీ సత్తా చాటిందన్న విషయాన్ని వైసీపీ నేతలు గుర్తుతెచ్చుకోవాలని హితవు పలికారు.

నేడు నగరపాలకలో 'ప్రజా ఫిర్యాదుల' స్వీకరణ

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటల నుండి కార్యక్రమం ప్రారంభం అవుతుందని, అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. నగర పరిధిలోని ప్రజలకు తమ కాలనీల్లో ఏవైనా స్థానిక సమస్యలుంటే, లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సమస్యకు నిర్దేశిత గడువులోపు పరిష్కారం లభిస్తుందని, సమస్య పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు https://Meekosam.ap.gov.in నందు చూడవచ్చని పేర్కొన్నారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

సీఎం సహాయ నిధితో మెరుగైన వైద్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గూడూరు : సీఎం సహాయ నిధితో బడుగు బలహీన వర్గాలకు మెరుగైన వైద్యం అందుతుందని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. మండలంలోని పెంచికలపాడు గ్రామానికి చెందిన తలారి రంగమ్మ కుటుంబ సభ్యులకు కర్నూల్‌లోని ఎమ్మెల్యే నివాసంలో రూ.62 వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తలారి రంగమ్మ ఇటీవల హైదరాబాదులో ఆపరేషన్ చేయించుకోవడంతో కుటుంబ సభ్యులు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేయగా ప్రభుత్వం సీఎం సహాయ నిధి చెక్కును అందజేసిందని గుర్తు చేశారు. ఆసుపత్రిలో చేరిన వారు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్న కొద్ది రోజులకు చెక్కులను అందజేస్తున్నట్లు తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఓ వరం లాంటిదని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టిడిపి మండల అధ్యక్షుడు జె.సురేష్, రాష్ట్ర కురువ సంఘం డైరెక్టర్ వెంకట్రాముడు,ఎంపిటిసి మద్దిలేటి, టిడిపి నేతలు కర్ణం గిడ్డయ్య, తిప్పన్న,సుంకన్న,యుగంధర్, తిరుమలేశు, మాదన్నలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికై తొలి అడుగు

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సూపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమము ప్రజకు ఎంతగానో ఉపయోగ పడుతుందని టిడిపి సీనియర్ నాయకులు,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సూరం భాస్కర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని జీ.హెూసళ్ళు గ్రామంలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. గడప గడప తిరుగుతూ ఇప్పటిదాకా ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకంలో అమలు చేసిన పతకాల గురించి ప్రజలను క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో సాదీ రావుఫ్,మాజీ కౌన్సిలర్ రామచంద్ర,ఫాక్రుద్దీన్, బుద్ధారెడ్డి,మల్లికార్జున, సోమశేఖర్ రెడ్డి,గోపాల్ రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అంతా అందకారమే..!

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : అమకతాడు టోల్ ప్లాజా ఇరువైపులా వేసిన లైట్లు వెలగడం లేదని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం వారు విశాలాంధ్రతో మాట్లాడుతూ టోల్ ప్లాజా దగ్గర రాత్రి అయితే అంధకారమే వాహనాలు నిలుపుకోవాలంటే ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. టోల్ ప్లాజా దగ్గర సరైన సౌకర్యాలు లేవు విశ్రాంతి గదులులేవు త్రాగునీరు లేదు, లైట్లులేవు, సరైన టాయిలెట్లు లేవు అసలు భద్రత కరువైందిని వారన్నారు. టోల్ ప్లాజా కి ఇరువైపులా అర కిలోమీటర్ దూరం లైట్లు వేశారు అవి చాలా రోజుల నుంచి వెలగడం లేదు. టోల్ ప్లాజా అంతా అంధకారంలో ఉంటుంది నిద్ర వస్తుందని టోల్ ప్లాజా పక్కన వాహనాలు నిలిపితే దొంగలు పడతాఉన్నారు. టోల్ ప్లాజా వసూలు మాత్రం వాగిపోతున్నాయి. ఇన్ని సమస్యలు ఉన్న రోడ్డు అథారిటీ అధికారులు ఎవరు కూడా పట్టించుకోవడం లేదు. 44 జాతీయ రహదారి అంటేనే చాలా సుదూరమైన పెద్ద రహదారి అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. టోల్ వసూలు చేసే సిబ్బంది వాళ్ల పనులు చేసుకుని వెళ్తున్నారు ఎవరు కూడా ఇక్కడున్న అసౌకర్యాలపై మాట్లాడడం లేదని వారు తెలిపారు. ఎంతో దూరం నుండి వాహనదారులు వస్తా ఉంటారు అలసట వచ్చినప్పుడు మంచినీరుత్రాగి విశ్రాంతి తీసుకుందామంటే గదులు లేవు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి 44వ జాతీయ రహదారి అథారిటీ అధికారులతో మాట్లాడి సౌకర్యాలను కల్పించాలని వారు కోరారు.

గుంతల రోడ్డు బాబోయ్

విశాలాంధ్ర-హొళగుంద: మండల కేంద్రమైన హొళగుందలో స్థానిక వాల్మీకి సర్కిల్ నుండి బస్టాండ్ వరకు రోడ్డు అధ్వాన్నంగా ఉండడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. రోడ్డు మధ్యలో అడుగు కోగుంత ఏర్పడడంతో వర్షం నీరు నిలబడి భారీ స్థాయిలో గుంతలు ఉన్నాయని వీటిని దాటుతూ రోజు విద్యార్థులు పాఠశాలలకు హాజరవుతున్నారు. ఇదే రోడ్డుపై ప్రజలు, అధికారులు ప్రభుత్వ కార్యాలయాలకు రాకపోకలు కొనసాగిస్తున్నారు. భక్తులు దేవాలయ దర్శనం కోసం బురద రోడ్డుమీద నడిచి స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేసి దర్శించుకుంటున్నారు. మండల, పంచాయతీ నిధులతో రోడ్డు మరమ్మత చేసిన వర్షానికి మట్టి కొట్టుకుపోయి యధావిధిగా రోడ్డు గుంతల మయంగా దర్శనమిస్తుందని ప్రజలు వాపోయారు. రోడ్డు నిర్మించాలంటూ ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసుకున్న ఫలితం లేకుండా పోయిందని విద్యావంత యువకులు విమర్శించారు. ఊరి రోడ్డు ఇలా ఉంటే మిగిలిన రోడ్లు ఎలా ఉంటాయో ఊహించుకోవచ్చని ప్రజలు పేర్కొన్నారు. అధికారులు అదిగో నిర్మిస్తాం, ఇదిగో నిర్మిస్తామంటూ హామీనిస్తూ కాలయాపన చేశారే తప్ప రోడ్డు నిర్మించలేకపోయారని మహిళలు పేర్కొన్నారు. గతుకు, గుంతల రోడ్డులో ప్రయాణించి వాళ్లంతా ఊనమవుతుందని దీనివల్ల వాహనాల పరికరాలు ఊడిపోయి ఆర్థికంగా నష్టపోతున్నామని వాహనాల యజమానులు తెలిపారు. అధ్వానంగా ఉన్న రోడ్డుపై నడుస్తూ ప్రజలు ఇవేమి రోడ్లు బాబోయ్ అంటూ ఆందోళన చెందుతున్నారు. చిన్నపాటి వర్షానికి రోడ్డంతా చిత్తడిగ, బుడగకుంటగా మారుతుందని ఇదే రోడ్డుపై రోజు నడుస్తున్నామని మహిళా కూలీలు తెలిపారు. వాహనాల రాకపోకల వల్ల మట్టి, దుమ్ము అంగట్లో, ఇండ్లలో దూరి కలుషితంగా మారుతుందని ప్రజలు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే, ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ వీరభద్ర గౌడ చర్యలు తీసుకొని వెంటనే కొత్త రోడ్డు నిర్మించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

నాణ్యత ప్రమాణాలు పాటిస్తే భయమెందుకు

▶▶అనుమతులు లేకుండానే దర్జాగా వ్యాపారాలు
▶▶విజిలెన్స్ అధికారులు వస్తారని భయందోళనతో దుకాణాలు బంద్..

విశాలాంధ్ర-పత్తికొండ: నాణ్యత ప్రమాణాలు పాటిస్తే కిరాణా షాపు యజమానులకు భయం ఎందుకు అని ప్రజలు చర్చించుకుంటున్నారు. వినియోగదారులను మోసం చేస్తూ నాణ్యతలేని వస్తువులు విక్రయిస్తున్నారన్న సమాచారంతో జిల్లా విజిలెన్స్ అధికారులు శనివారం పత్తికొండలో వివిధ వ్యాపార, వాణిజ్య, సముదాయ దుకాణాలపై విస్తృత తనిఖీలు చేపట్టారు. నిబంధనలను పాటించని పలువురుపై నోటీసులు జారీ చేసి కేసులు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం సైతం పత్తికొండలోని దుకాణాలన్నీ మూతపడ్డాయి. అధికారులు ఊరి బయట ఉన్నారని, ఏ క్షణంలో అయినా తనిఖీలు చేపడతారని భయాందోళనతో వ్యాపారులు దుకాణాలు మూసివేశారు. దుకాణ వ్యాపారుల నాణ్యత ప్రమాణాల తీరుపై ప్రజలు వివిధ రకాలుగా చర్చించుకుంటున్నారు. వ్యాపార, వాణిజ్య,దుకాణ యజమానులు పాటించడం లేదా.. అంటే సామాన్యులకు నాణ్యతలేని వస్తువులు విక్రయిస్తున్నారా అనే అనుమానాలు రేకెత్తిస్తున్నాయని పలువురు చర్చించుకుంటున్నారు. అధికారులు తనిఖీలకు వస్తున్న విషయాన్ని ఎలా తెలుసుకుంటున్నారో తెలియదు కానీ, అధికారులు రాకముందే దుకాణాలు మూసివేసి వ్యాపారులు వెళ్లిపోతున్నారు. పట్టణంలోని వ్యాపార సంఘాల ప్రతినిధి ఒకరు ఈ వ్యవహారాన్ని నడుపుతున్నట్లు తెలుస్తోంది. తమకు జిల్లా అధికారులు తెలుసని, రైడింగ్ విషయం ముందే తమకు తెలుస్తుందని, ముందస్తు చర్యలలో భాగంగా అందరితో దుకాణాలు బందు చేస్తున్నట్లు ఆ వ్యక్తి అందరికీ చెబుతున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. విజిలెన్స్ అధికారులు ఎవరికీ సమాచారం ఇవ్వకుండా ఆకస్మిక దాడులు నిర్వహిస్తే నాణ్యత పాటించని దుకాణాలపై చర్యలు తీసుకోవచ్చని ప్రజలు కోరుతున్నారు.

ఈత పోటీల్లో జిల్లా క్రీడాకారుల ప్రతిభ

ఆరు సిల్వర్, మూడు బ్రాంజ్ మొత్తం తొమ్మిది మెడల్స్ కైవసం

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : విశాఖపట్నం జీవీఎంసీ ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో 19, 20 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించిన 10వ ఏపీ సబ్ జూనియర్, జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ అక్వాటిక్ ఛాంపియన్షిప్ - 2025లో జిల్లా ఈత క్రీడాకారులు ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించారు. గ్రూప్ 1 బాలుర విభాగంలో వై.దేవసృత్ సాయి 200, 100 మీటర్స్ ఫ్రీ స్టైల్‌లో ద్వితీయ స్థానం, 50 మీటర్స్ బ్యాక్ స్ట్రోక్ లో ద్వితీయ స్థానంలో నిలిచి మూడు సిల్వర్ మెడల్స్, బాలికల విభాగంలో హేమలత 200, 100 మీటర్స్ బ్యాక్ స్ట్రోక్ లో ద్వితీయ స్థానం, 100 బ్రెస్ట్ స్ట్రోక్ లో ద్వితీయ స్థానంతో మూడు సిల్వర్ మెడల్స్, 50 మీటర్స్ బ్యాక్ స్ట్రోక్ లో తృతీయ స్థానంలో నిలిచి బ్రాంజ్ మెడల్, గ్రూప్-2 బాలికల విభాగంలో కురువ శృతి 200 మీటర్స్ బ్యాక్ స్ట్రోక్, 800 మీటర్స్ ఫ్రీ స్టైల్ ఈవెంట్స్ లో తృతీయ స్థానంలో నిలిచి రెండు బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ప్రతిభ కనభరిచిన క్రీడాకారులను డీ ఎస్ డీ వో భూపతి రావు, స్విమ్మింగ్ కోచ్ నటరాజ్, కర్నూలు డిస్ట్రిక్ట్ అక్వాటిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నరసింహాచారి, రామకృష్ణ యాదవ్ అభినందించారు.

నేడు వైసీపీ పార్టీ విస్తృతస్థాయి సమావేశం

విశాలాంధ్ర - సిబెళగల్ : నేడు అనగా సోమవారం వైసీపీ మండల నాయకులు, కార్యకర్తలతో పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ ఆర్ సోమశేఖర్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన సి.బెళగల్‌లోని సిబి గోవింద్ రెడ్డి ఇంటి ఆవరణంలో సోమవారం 9 గంటలకు బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కూడా చైర్మన్ మరియు సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, కోడుమూరు నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి సతీష్ పాల్గొంటారని మండలంలోని వైసీపీ నాయకులు ఎంపీపీ, జడ్పిటిసి, వైసీపీ రాష్ట్ర మరియు జిల్లా, మండల అనుబంధ విభాగాల నాయకులు వైయస్సార్సీపి మండల గ్రామ కమిటీల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరు కావాలని మండల కన్వీనర్ ఆర్ సోమశేఖర్ రెడ్డి తెలిపారు.

బాబుతోనే సుపరిపాలన : చంద్రశేఖర్

విశాలాంధ్ర - సి.బెళగల్ : సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమంలో భాగంగా సి.బెళగల్ మండల పరిధిలోని కృష్ణ దొడ్డి గ్రామంలో కేడీసీసీ చేర్మెన్ విష్ణువర్ధన్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆదేశాల మేరకు ఆదివారం కృష్ణ దొడ్డి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. సి.బెళగల్ మండల కన్వీనర్ చంద్రశేఖర్ స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ ఏడాది పాలన విజయాలను ప్రజలకు వివరించారు. సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కొరకు గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని వారు అన్నారు. బోయ గోకారి మల్లికార్జున, తిరుమలేష్, రాముడు, జిల్లా పరిషత్ విద్యా కమిటీ చైర్మన్ గోవిందు, కృష్ణ దొడ్డి గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహా సభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నందవరం : కర్నూలులో ఆగస్టు 9,10,11 తేదీలలో జరుగు 24వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ గోడపత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్, సిపిఐ మండల కార్యదర్శి గిడ్డయ్యలు మాట్లాడుతూ భారత దేశంలో పేదల పక్షాన పోరాటాలు చేసేది సిపిఐ అని, సిపిఐ శత జయంతి ఉత్సవాలు జరుపుకోవాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తాలూకా కార్యదర్శి శాంతప్ప, ముని, నల్లన్న, భీమన్న, చెన్నప్ప గౌడు, నరసింహులు, బడే సాబు, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

ఇలా ఐతే గమ్యం చేరేమో..!

విశాలాంధ్ర-హొళగుంద : మార్లమడకి-సమీపంలో ప్రవహించే వేదావతి నదిపై నిర్మించిన వంతెన అధ్వానంగా మారడంతో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్ర ప్రజలకు రాకపోకలు కొనసాగించే ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. 1997లో రూ.కోటి 34 లక్షల రూపాయలతో వేదావతి నదిపై కాజవే నిర్మించారు. గతంలో నదినీటిని దాటుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడి గ్రామాలకు చేరుకునేవారు. కొత్త వంతెన నిర్మించడం పట్ల ఉభయ రాష్ట్రాల ప్రజలకు రాకపోకలకు ఎంతో అనుకూలమైంది. వంతెన ఎత్తుగా నిర్మించకపోవడంతో వర్షాకాలంలో నదిలో వరదనీరు భారీ స్థాయిలో ప్రవహిస్తే ఉభయ రాష్ట్రాలరాకపోకలు పూర్తిగా స్తంభించిపోతాయి. వంతెన ఇరువైపులా గుంతలు పడి వర్షం నీరు నిలబడడంతో చెరువుల తలపిస్తుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. వంతెన ఇరువైపులా ముళ్ళ కంప చెట్లు ఏపుగా పెరిగి రోడ్డుకు అడ్డంగా రావడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. వంతెనపై నిర్మించిన సిమెంట్ దిమ్మెలు తొలగిపోవడంతో వంతెన ప్రమాదకరంగా మారిందని ప్రజలు వాపోయారు. గుంతల్లో వాహనాలు దిగి కింద పడ్డ సంఘటనలు ఎన్నో.. సంబంధిత అధికారులు గాడ నిద్రలో ఉన్నారని ప్రజలు ఆరోపించారు. సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు, ఎంపీ, ఎమ్మెల్యేలు చర్యలు తీసుకొని వంతెనను ఎత్తుగా నిర్మించాలని , గుంతలను పూడ్చివేయాలని వంతెనపై కొత్తగా సిమెంట్ దిమ్మెలను ఏర్పాటు చేయాలని కంపచెట్లను తొలగించి రాకపోకలకు అనుకూలం చేయాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేశారు.

ఎరువుల కొరత లేకుండా చూస్తాం

విశాలాంధ్ర - మంత్రాలయం : మంత్రాలయం మండలంలోని అన్ని గ్రామాల్లో బాబు ష్యూరీటి మోసం గ్యారంటీ కార్యక్రమంను నిర్వహించి జయప్రదం చేయాలని టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు వై.సీతారామిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించిన బాబు ష్యూరీటి మోసం గ్యారంటీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ముందుగా వైసీపీ మండల అధ్యక్షులు జి.భీమారెడ్డి వైసీపీ మండల ఇన్ చార్జ్ సి.వి.విశ్వనాథ్ రెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో టీటీడీ పాలక మండలి సభ్యులకు ఘన స్వాగతం పలికారు. వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో రైతులకు అవసరమైన ఎరువులు సక్రమంగా పంపిణీ చేయకుండా రాజకీయం చేస్తున్నారని మా దృష్టికి ఇప్పటికే వచ్చిందని అయితే వెంటనే నేను మా సోదరుడు అధికారులతో మాట్లాడటం జరిగిందని తెలిపారు. ఇంకా ఇబ్బందులు పడుతుంటే మేమే నేరుగా వచ్చి ఎరువులు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు.

సూగూరు డిస్ట్రిబ్యూటర్‌కు సాగునీరు విడుదల

విశాలాంధ్ర - పెద్దకడబూరు : పెద్దకడబూరు గ్రామ శివారులో ఉన్న ఎల్ఎల్సీ కాలువ నుంచి సూగూరు డిస్ట్రిబ్యూటర్ కు నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సాగునీటి సంఘం అధ్యక్షులు నరవ రమాకాంతరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని వారి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో సకాలంలో వర్షాలు కురవడం శుభపరిణామమన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటినుంచి వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సాధకార కమిటీ సభ్యులు మల్లికార్జున, నాయకులు బొగ్గుల నరసన్న, బొగ్గుల తిక్కన్న, దాసప్ప రెడ్డి,జేఈ రంగస్వామి, రైతులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు క్షేమం

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర రైతులు,ప్రజలు క్షేమంగా ఉన్నారని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కోయిలకొండ గ్రామంలో సర్పంచ్ లక్ష్మీ ఈశ్వరయ్య గౌడ్ అధ్యక్షతన సుపరిపాలన తొలి అడుగని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి ఏడాదిలో అమలు చేసిన పథకాలు ఇంటికి వచ్చాయా లేదని అడిగి తెలుసుకుని కరపత్రాలు అందజేశారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వేసిన తొలి అడుగులోనే ప్రజలు క్షేమంగా ఉన్నారని భవిష్యత్తులోజరిగే అభివృద్ధికి పెద్దపీట వేయనున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ మార్కెట్ యాడ్ చైర్మన్ నబి సాహెబ్, మండల అధ్యక్షులు శ్రీరాములు, టిడిపి యువ నాయకులు కే ఈ నందీష్ గౌడ్, చిట్యాల సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

సత్ప్రవర్తనతో శాంతియుతంగా జీవించాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి జీవించాలని ఎస్ఐ నిరంజన్ రెడ్డి సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ ఎవరూ కూడా ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా ఉండాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంచి ప్రవర్తనతో శాంతియుతంగా కుటుంబంతో జీవనం కొనసాగించాలని సూచించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

పేదల భూములు దారదాత్తం

సోలార్ ప్రాజెక్టల పేరుతో పేదల భూములపై గద్దల కన్ను

ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రాష్ట్రంలో సోలార్ ప్రాజెక్టులు, గ్రీన్ ఎనర్జీ, ఎస్ఈజెడ్‌ల పేరుతో పేదలభూములపై పెద్ద పెద్ద గద్దలు వాలుతున్నాయని పలువురు రైతు సంఘం నాయకులు ఆరోపించారు. ప్రాజెక్టుల పేరుతో రైతుల భూములను బలవంతంగా లక్కోవాలని చూస్తే ప్రభుత్వానికి పుట్టగతు లుండవని నంద్యాల లో జరిగిన రాష్ట్ర సదస్సులో వక్తలు హెచ్చరించారు. ఆదివారం నంద్యాల ఎన్జిఓ కాలనీలోని నేషనల్ పీజీ కాలేజీ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి సదస్సులో రైతు, వ్యవసాయ కార్మిక, కౌలు రైతు సంఘం రాష్ట్ర నాయకులు పాల్గొని ప్రభుత్వం చేపడుతున్న బలవంతపు భూసేకరణపై మండిపడ్డారు. 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయకుండా ప్రభుత్వం ఇష్టానుసారంగా భూములు సేకరిస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందని విమర్శించారు. బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా గ్రామ సభల్లో ఏక గ్రీవ తీర్మానాలు చేయాలన్నారు. కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య అధ్యక్షత వహించగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ సోలార్, గ్రీన్ ఎనర్జీ, ఎస్ఈజెడ్‌ల పేరుతో వ్యవసాయ భూములను కార్పొరేట్ కంపెనీలకు ఇవ్వొద్దని, రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక భూ సేకరణ విధానాలపై ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల ముందు 20వేల పెట్టుబడి సహాయం ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఏడాదయినా రైతులకు పెట్టుబడి సాయం అందలేదన్నారు. ఇదేనా మంచి ప్రభుత్వమని ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు. గ్రీన్ కో ఎనర్జీ అంటూ కొత్త పేర్లతో లక్షల భూములను కార్పొరేట్ కంపెనీ లకు కట్టబెడుతూ రైతులను బలి చేస్తున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం భూచట్టంలో మార్పులు చేస్తూ 11 లక్షల ఎకరాల భూములను బలవంతంగా సేకరించి కార్పొరేట్, దోపిడీదారులకు అప్పగిస్తుందన్నారు. రైతు పక్షాన నిలబడకుండా కార్పొరేట్ కంపెనీల పక్షాన ప్రభుత్వం నిలుస్తుందని ఆరోపించారు. ప్రాజెక్టల పేరుతో పేదల భూములపైన పెద్ద పెద్ద గద్దలు వాలుతున్నాయన్నారు. ఈ ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రాజశేఖర్, రాష్ట్ర నాయకులు జొన్న శివశంకర్, అజయ్, రామకృష్ణ, దస్తగిరిరెడ్డి నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు, సురేష్ వివిధ జిల్లాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు కరాటే సాధన తప్పనిసరి

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల : విద్యా సంస్థల్లో 8వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ పూర్తి అయ్యేంతవరకు బాలికలకు ఆత్మ రక్షణ కోసం కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణను తప్పనిసరి చేయాలని సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. కర్నూల్ నగరంలోని సంకల్ బాగ్‌లో ఉన్న చిన్మయ విద్య మిషన్ లో కరాటే మాస్టర్ ఆరిఫ్ ఆధ్వర్యంలో కోయంబత్తూరు వెళ్లి అక్కడి సెమినార్‌లో సర్టిఫికెట్లు సాధించిన క్రీడాకారులకు ఆయన సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో బాలికలు,మహిళలకు ఆత్మ రక్షణ తప్పనిసరి అని చెప్పారు. ఇందుకోసం కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇవ్వడం వల్ల రక్షణ కవచంగా ఉపయోగపడుతుందని తెలియజేశారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల వారిలో ఏకాగ్రత , దేహ దారుఢ్యం పెరగడంతో పాటు మానసిక, శారీరక ఆరోగ్యము మెరుగు పడుతుందని, సుదీర్ఘంగా శ్వాస తీసుకోవడం వల్ల కార్బన్డయాక్సైడ్ బయటికి వెళ్లి శరీరం అంతా ఆక్సిజన్ నిండి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.ఏ దేశ భవిష్యత్తు అయినా ఆదేశ తరగతి గదుల్లోనే తయారవుతుందని, అందుకే విద్యార్థులను క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన కృషి జరగాలని ఆయన అన్నారు.

వొకేషనల్ కళాశాల ప్రిన్సిపల్‌కు అవార్డు

విశాలాంధ్ర- కర్నూలు ఎడ్యుకేషన్ : వొకేషనల్ కళాశాల ప్రిన్సిపల్‌కు "రవీంద్రనాథ్ ఠాగూర్ నేషనల్ అవార్డు ఫర్ ఎడ్యుకేషనల్ లీడర్ షిప్" అవార్డు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గ్లోబల్ సంస్థ వారు విద్యా రంగంలో సమకాలీన మార్పులకు అనుగుణంగా సమ్మిళిత దృక్పథంతో వినూత్నమైన పద్ధతులను రూపకల్పన చేయడంలో విశేషమైన సేవలందించినందుకుగాను కర్నూలు బిక్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యస్.నాగస్వామి నాయక్‌కు "రవీంద్ర నాథ్ ఠాగూర్ నేషనల్ అవార్డు ఫర్ ఎడ్యుకేషనల్ లీడర్ షిప్ " అవార్డును శనివారం ఇ-మెయిల్ ద్వారా అందజేశారు. మార్చి 2025లో జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో కళాశాల విద్యార్థులు 82.02 శాతం ఉత్తీర్ణత సాధించినందుకు గాను, 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 328 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందడానికి విశేషమైన కృషిచేసినందుకుగాను కళాశాల ప్రిన్సిపాల్, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు ప్రత్యేకంగా అభినందించారు. అవార్డును అందుకున్న సందర్భంగా కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది ప్రిన్సిపల్‌ను అభినందించారు.

చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

విశాలాంధ్ర - శిరివెళ్ల : చట్టాన్ని ఉల్లంఘించి శాంతిభద్రతలకు విగాథం కలిగించి అల్లర్లకు కారణమైతే ఉపేక్షించేది లేదని శిరివెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ దస్తగిరి బాబు, ఎస్సై చిన్న పీరయ్య యాదవ్‌లు హెచ్చరించారు. మండల పరిధిలోని వనికందిన్నె గ్రామంలో ఆదివారం కార్డెన్, సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన కూడళ్ళలో కవాతు నిర్వహించి ప్రజలకు పలు సూచనలు సలహాలు అందజేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని ఉపేక్షించేది లేదని శాంతియుత వాతావరణములో జీవనం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఆకస్మిక తనిఖీలలో భాగంగా రికార్డులు సరిగా లేని పదకొండు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకుని శిరివెళ్ల పోలీస్ స్టేషన్ కు తరలించి విచారిస్తున్నామన్నారు. గ్రామంలో పలు నేరాలకు పాల్పడి పోలీస్ రికార్డులలో పేరు నమోదు అయిన వారికి ప్రత్యేక కౌన్సిలింగ్ ఇచ్చారు. పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్షుని పర్యటన విజయవంతం

విశాలాంధ్ర - బనగానపల్లె : ఈనెల 28వ తేదీన నంద్యాల జిల్లా కేంద్రానికి రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులు పివిఎన్ మాధవ్ వస్తున్న దృశ్య పర్యటన విజయవంతం చేయాలని అసెంబ్లీ కన్వీనర్ బివి సుబ్బారెడ్డి తెలిపారు. ఆదివారం నాడు స్థానిక బిజెపి కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బివి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు నంద్యాల పట్టణానికి వస్తున్న సందర్భంగా బనగానపల్లె అసెంబ్లీ నుండి పెద్ద సంఖ్యలో బిజెపి కార్యకర్తలు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తప్పేట ప్రసాదు బుడగ మహేష్ బషీర్ సుబ్రమణ్యం, అజీస్ బాలరాజు, ప్రదీప్ ,ఎమ్మార్పీఎస్ శివ నారాయణ, తిరుమలయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సత్య సాయి రథయాత్ర

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : శ్రీ సత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా ఆదివారం ఆళ్లగడ్డలో సత్య సాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర వైభవముగా నిర్వహించారు. శ్రీ పుట్టపర్తి సాయిబాబా ట్రస్ట్ వారి ఆహ్వానం మేరకు రథ మహోత్సవంలో జనసేన నాయకులు ఇరిగెల రామచంద్రారెడ్డి మరియు జనసేన అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి, ఇరిగెల భరత్ కుమార్ రెడ్డి తదితరులు కుటుంబ సమేతంగా పాల్గొని పూజ కార్యక్రమాలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ పుట్టపర్తి సాయిబాబా ట్రస్టు వారు ఇరిగెల బ్రదర్స్‌ను సన్మానించి తీర్థ ప్రసాదాలు ఇచ్చారు. అమ్మవారి శాల నుంచి రథయాత్ర శివాలయం పాత బస్టాండ్ మీదుగా రథయాత్ర సాగింది. భక్తులు సాయిబాబా జెండాలు పట్టుకుని భజన పాటలు పాడుతూ మంగళ వాయిద్యాలతో స్వామివారి రథయాత్ర కన్నుల పండుగగా సాగింది.

రెడ్లపై కూటమి ప్రభుత్వం

కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : కూటమి ప్రభుత్వంలో రెడ్డి సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని, పరుష పదజాలంతో దూషిస్తూ, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని రెడ్డి కమ్యూనిటీ సొసైటీ, నంద్యాల అసెంబ్లీ అధ్యక్షుడు జయభారత్ రెడ్డి అన్నారు. స్థానిక రెడ్డి కమ్యూనిటీ సొసైటీ కార్యాలయంలో జయభారత్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో ఎలాంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేయకపోగా రాష్ట్రంలో ఉన్న రెడ్డి సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని వారి మనోభావాలు దెబ్బతినేలా నాయకులు దూషణలు చేస్తున్నారన్నారు. నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ విచక్షణ కోల్పోయి, మహిళ అని చూడకుండా సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునేలా మాజీ మంత్రి రోజుపై అసభ్యకర వ్యాఖ్యలు చేయడం తగదన్నారు.

ఎంపీ మిధున్ రెడ్డి అరెస్టు అక్రమం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం వైకాపా నాయకులపై అక్రమ కేసులు పెట్టడమే ధ్యేయంగా పనిచేస్తుందని వైకాపా రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రెడ్ బుక్ లక్ష్యంగా పెట్టుకొని వైకాపా నాయకులపై అక్రమ కేసులు పెడుతుందని ఆయన ఆరోపించారు. ఎంపీ మిధున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లాంటి నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తోందన్నారు. ఎంపీ మిధున్ రెడ్డి అరెస్ట్ అక్రమమ న్నారు. రైతు భరోసా ఇప్పటికి ఇవ్వలేదని ఇప్పటికైనా ప్రజలకు అందివ్వాల్సిన పథకాలపై దృష్టి సారించి పాలనపై ఫోకస్ చేయాలని హితవు పలికారు.

బీసీలకు జగన్ మోహన్ రెడ్డి ప్రాధాన్యత

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : కర్నూలు జిల్లాలో రెడ్లు ఇంకా అగ్రవర్ణాలు కు కాదని బీసీ మహిళా అయిన నాకు కర్నూలు ఎంపీ సీటు ఇచ్చి గౌరవించారని అలాగే మరోసారి ఎమ్మిగనూరు నుండి అవకాశం కల్పించిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అడుగుజాడలలో ప్రతి ఒక్కరూ నడవాలని ఎమ్మిగనూరు వైసిపి ఇన్చార్జి, మాజీ ఎంపీ బుట్టా రేణుక అన్నారు. ఆదివారం స్థానిక శిల్పా ఎస్టేట్‌లోని వైసిపి కార్యాలయం ఆవరణలో వైసిపి బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు బోయ బజారి, ఆయన కుమారుడు బోయ రాజు (వైసిపి యూత్ పట్టణ అధ్యక్షుడు) ఏర్పాటు చేసిన సన్మాన సభలో బుట్టా రేణుక,బుట్టా నీలకంఠప్ప, వైసీపీ యూత్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బుట్టా ప్రతుల్, వై రుద్రగౌడ్‌ను భారీ గజమాలతో ఘనంగా సన్మానించారు. అలాగే బుట్టా రేణుక, బుట్టా నీలకంఠప్ప, బుట్టా ప్రతుల్,వై రుద్రగౌడ్ కూడా బోయ బజారి,బోయ రాజు లను సన్మానించారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించి వారి అభివృద్ధికు కృషి చేశారు. టిడిపిను స్థాపించిన ఎన్టీఆర్ బిసి లకు ప్రాధాన్యత ఇచ్చారు. ఆ తరువాత ఆ పార్టీ బీసీలకు ప్రాధాన్యత ఇవ్వడంలేదు. బోయ బజారి,ఆయన కుమారుడు బోయ రాజు లకు వైసిపి గుర్తింపు ఇచ్చి బాధ్యతలు అప్పగించారు. అనంతరం బోయ బజారి,బోయ రాజు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన బుట్టా రేణుక, బుట్టా నీలకంఠప్ప, బుట్టా ప్రతుల్‌కు రుణపడి ఉంటామని అన్నారు.ఎమ్మిగనూరు లో వైసీపీ బలోపేతానికి శక్తి చేస్తామన్నారు. బుట్టా రేణుకను ఎమ్మెల్యే, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ను ముఖ్యమంత్రిగా చేసుకోవడమే మా లక్ష్యం. కార్యక్రమంలో వైసిపి నాయకులు గోనెగండ్ల నాగేష్ నాయుడు, బిఆర్ బసిరెడ్డి,కామర్తి నాగేశప్ప,నజీర్ అహ్మద్,పాల శ్రీనివాస రెడ్డి, సునీల్ కుమార్, బంద నవాజ్, శివప్రసాద్, కోటకొండ నరసింహులు, అగ్రహారం నాగిరెడ్డి,పామయ్య, బజారి రెడ్డి, రఘువీర, వెంకటాపురం శంకర్, నాగేంద్ర , అడివెప్ప పాల్గొన్నారు.

ఇళ్లను బుల్డోజర్లతో కూల్చడం వెంటనే ఆపాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : అస్సాంలోని పేదలు మరియు మైనార్టీలపై అస్సాంలోని బిజెపి ప్రభుత్వం బుల్డోజర్లతో వారి ఇళ్లను కూల్చడాన్ని వ్యతిరేకిస్తూ ఎస్డిపిఐ నాయకులు ఆళ్లగడ్డ పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో నిరసన ప్రదర్శన చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో నంద్యాల జిల్లా కమిటీ మెంబర్ జాఫర్ మాట్లాడుతూ అస్సాంలోని బిజెపి ప్రభుత్వం రాక్షతత్వంగా వ్యవహరిస్తుందని పేదలు, అణగారిన వర్గాల, మైనార్టీ వారికి చెందిన ఇండ్లను బుల్డోజర్లతో కూల్చివేయడం అన్యాయమని ఇటువంటి మూర్ఖపు చర్యలు రాజ్యాంగ విధ్వంస చర్యలను ప్రభుత్వం వెంటనే ఆపాలన్నారు. ఎస్డిపిఐ ఆళ్లగడ్డ అసెంబ్లీ అధ్యక్షులు ముక్తార్ మాట్లాడుతూ కేంద్రంలో మరియు అస్సాంలో అధికారంలో వచ్చిన బిజెపి కేవలం మత రాజకీయాలు చేస్తున్నదన్నారు. అస్సాంలోని 1080 మంది పేదల మరియు మైనార్టీ వర్గాల గృహాలను రాత్రికి రాత్రి కూల్చివేసి అక్కడ ఉంటున్న వారిని తరిమేయడం జరిగిందని దానికి వ్యతిరేకంగా స్థానికులు నిరసన వ్యక్తం చేస్తే పోలీసులతో లాఠీచార్జ్ చేయించి ఫైరింగ్ కూడా జరపడం చాలా హేయమైన చర్య అన్నారు. ఇటువంటి మతోన్మాద పార్టీని ప్రతి ఒక్కరూ కలిసి వ్యతిరేకించాలని మరియు ఈ బీజేపీ సిద్ధాంతాలను భూస్థాపితం చేసే వరకు సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకు సాగుతుందన్నారు. వెంటనే అస్సాం ప్రభుత్వము ఇటువంటి హేయమైన చర్యలను ఆపాలని, కూల్చిన ఇళ్లను తిరిగి నిర్మించి ఇవ్వడం వారి బాధ్యత అని, వెంటనే బాధితులకు సహాయం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆళ్లగడ్డ కమిటీ కన్వీనర్ బీరువాల భాష, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి హఫీజ్ శంసుల్ హక్ మాట్లాడుతూ దేశంలో ఎల్లవేళలా మైనార్టీలను, రైతులను, కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ బీజేపీ ప్రభుత్వం గద్దె దిగేదాకా పోరాడుతామని మరియు బిజెపికి వ్యతిరేకంగా ఎవరు పోరాడిన వారికి అండగా ఉంటామని తెలుపుతూ అస్సాంలోని బాధితులకు వెంటనే న్యాయం జరిగేలా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆళ్లగడ్డ అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఫక్రుద్దీన్, అఖిలభారత రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రమణ, మాల సంఘం నాయకులు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

వాసవి కన్యక పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని

అధికారికంగా నిర్వహించడం పట్ల ఆర్యవైశ్యుల హర్షం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : వాసవి కన్యక పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం పట్ల ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేశారు. నంద్యాల జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు, వాసవి జాగృతి ఇంటర్నేషనల్ క్లబ్ ఉమ్మడి జిల్లాల చార్టర్ గవర్నర్ బింగుమళ్ల శ్యామ్ సుందర్ గుప్త ఆధ్వర్యంలో గౌరవాధ్యక్షులు కండె శ్యాంసుందర్ లాల్, భవనాశి మహేష్‌లు పాల్గొని స్థానిక సంజీవ నగర్ కూడలి నందు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బింగుమళ్ల శ్యామ్ సుందర్ గుప్త మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఏర్పాటు కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగానికి గుర్తింపుగా పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహంతో పాటు స్మృతివనం ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతిలో శాఖమూరు పార్కులో సీఆర్డీఏ ద్వారా 6.8ఎకరాల స్థలం కేటాయించారని, హామీ నెరవేర్చిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనాయకుడు, మంత్రి టి.జి.భరత్ లకు, దీనికోసం అహర్నిశలు కృషి చేసిన యంగ్ డైనమిక్ లీడర్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్, అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు డూండీ రాకేష్ కు యావత్ రాష్ట్ర ఆర్యవైశ్యుల తరుపున కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. కండె శ్యాంసుందర్ లాల్, భవనాశి మహేష్ లు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఆర్యవైశ్యులకు ఎప్పుడూ అండగా ఉంటుందని, అందుకు ఉదాహరణ ఆర్యవైశ్యుల కుల దైవం శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వించాలని తీర్మానించడమన్నారు. ఈ విషయంలో సహకరించిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్, మంత్రి ఫరూక్, ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం ఉపాధ్యక్షులు మల్లిపెద్ది నాగరాజు, జనార్ధన్, కశెట్టి చంద్ర, కోశాధికారి మామిళ్ల నాగరాజు, కార్యదర్శి శంకర్, నంద్యాల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కూరుకు శ్రీనివాస దత్తాత్రేయ, తేజ, బద్రిశెట్టి రవి, బన్నూరు మోహన్,విష్ణు, క్లబ్ సభ్యులు మోహన్, సత్యం, మనోజ్, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

భారత వికాస పరిషత్ నంద్యాల బ్రాంచ్ అధ్యక్షునిగా ఖండే ఆనంద్ గురూజీ



విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : భారత వికాస పరిషత్ నంద్యాల బ్రాంచ్ అధ్యక్షునిగా ఖండే ఆనంద్ గురూజీని నియమించారు. భారత వికాస రత్నం బాలచంద్రుడు (పిఎంఆర్ కళాశాల కరస్పాండెంట్) అధ్యక్షతన పిఎంఆర్ కళాశాలలో భారత్ వికాస్ పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగినది. ఈ సమావేశానికి బాలచంద్రుడు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో భారత వికాస పరిషత్ నంద్యాల బ్రాంచ్ అధ్యక్షునిగా ఖండే ఆనంద్ గురూజీ,వంకదార గోపాలకృష్ణ ను ఉపాధ్యక్షులుగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా భారత వికాస రత్నం బాలచంద్రుడు మాట్లాడుతూ ఖండే ఆనంద్ గురూజీ గత 20 సంవత్సరాల నుండి ఉచితంగా యోగానే కాకుండా సభ్యుల సహకారం తో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన అనుభవముందని, భారత్ వికాస్ పరిషత్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అలాగే నూతన సభ్యత్వ నమోదుకు ఒక్కొక్కరు 1000/- ప్రకారం చెల్లించి 30 మంది వెంటనే సభ్యత్వం తీసుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి, పలువురు భారత వికాస్ పరిషత్ సభ్యులు, మాజీ రాష్ట్ర ఉప కార్యదర్శి ఎంవివి మోహన్ రావు, రామ్మోహన్, బాలకృష్ణ, సంఘమిత్ర అధ్యక్షులు శ్రీనివాసులు, హరిబాబు, సుబ్బారావు, రామాంజనేయులు, విశ్రాంత తహశీల్దార్ జనార్ధన్, లాయర్ వెంకటేశ్వర్లు ,పాలూరు రాజా, నేట్ల మహేశ్వర రెడ్డి, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

సయ్యద్ సజ్జద్ హుస్సేన్‌కు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - బనగానపల్లె : బీసీజేఆర్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్మిక బీమా పథకం కింద ఆదివారం బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాలయంలో సయ్యద్ సజ్జద్ హుస్సేన్‌కు రూ.15 వేలు ఆర్థిక సాయాన్ని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి చేతులు మీదుగా అందజేశారు. నియోజకవర్గానికి చెందిన సయ్యద్ సజ్జద్ హుస్సేన్ భవన నిర్మాణ సెంట్రింగ్ పనిచేస్తూ ప్రమాదవశాత్తు పడిపోవడంతో నడుము దగ్గర తీవ్రంగా దెబ్బ తగిలి ఆపరేషన్ చేయించుకోవడం జరిగింది. దీంతో ఆ కుటుంబానికి వైద్యసాయం నిమిత్తం మంత్రి ఆధర్వంలోని బీసీజేఆర్ వెల్ఫేర్ ట్రస్ట్ రూ. 15,000 అందించారు. బీసీజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్మిక బీమా పథకంలో నమోదు చేసుకున్న వారు ఏదైనా ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబానికి రూ.1 లక్ష ఆర్థిక సాయం, ఏదైనా యాక్సిడెంట్ జరిగితే తక్షణ వైద్య సాయం కోసం దాదాపు రూ. 20 వేలు వరకు సాయం అందించడం ద్వారా బీసీజేఆర్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలోని కార్మిక బీమాతో బనగానపల్లె నియోజకవర్గ ప్రజల జీవితాల్లో ధీమా కల్పించడం జరుగుతోంది.

ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ అక్రమం

విశాలాంధ్ర - మంత్రాలయం : కూటమి పాలనలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతుందని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి అన్నారు. కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం రాంపురం గ్రామంలోని ఎమ్మెల్యే స్వగృహంలో మీడియా తో మాట్లాడుతు కక్ష సాధింపు లో భాగంగా ఎంపీ మిథున్ రెడ్డిని అక్రమ అరెస్టు చేయడం సిగ్గు చేట్టని మండిపడ్డారు... ప్రజల్లో వైస్సార్సీపీకి జగన్ మోహన్ రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే వైస్సార్సీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టి , వేధింపులకు గురి చేస్తున్నారని. ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ఎన్ని అక్రమ అరెస్టు లు చేసిన వైఎస్సార్సీపీ నాయకులు భయపడే ప్రసక్తే లేదని భరోసా వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైస్సార్సీపీ విజయం సాధించడమే కాకుండా జగన్ మోహన్ రెడ్డి రెండవ సారి ముఖ్యమంత్రి ఖావడం ఖాయమన్నారు.

అభివృద్ధి సంక్షేమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల టౌన్ 19 వార్డ్ నందు టిడిపి ఇన్చార్జ్ షేక్ మొహమ్మద్ రఫీ (మున్నా) ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొన్నారు. టీడీపీ నాయకులతో కలిసి 19వ వార్డు పోన్నాపురం కాలనీలో ఇంటింటికి వెళ్లి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, సాధించిన ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా ఫయాజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రతి పేదవారి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందించాలనే సంకల్పంతో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జనార్దన్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ వడ్డే జనార్ధన్, విద్యా కమిటీ చైర్మన్ షేక్ మహబూబ్ బాషా, బీసీ సెల్ సుబ్రహ్మణ్యం, వార్డు సెక్రటరీలు పుట్ట నాగరాజు, కాజా శంకర్, కెసిపి పుల్లయ్య, బూత్ కన్వీనర్లు, టిడిపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

జిల్లా బేస్‌బాల్ సంఘం అధ్యక్షుడిగా చక్రం షబ్బీర్

విశాలాంధ్ర - చాగలమర్రి : నంద్యాల జిల్లా బేస్‌బాల్ సంఘం అధ్యక్షుడిగా చక్రం షబ్బీర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో రాష్ట్ర బేస్‌బాల్ సంఘం కార్యదర్శి మల్లికార్జున రెడ్డి,లీగల్ అడ్వైజర్ మాధవరావు,ఉమ్మడి కర్నూలు జిల్లా చైర్మను షేక్ బాబులాల్ ఆధ్వర్యంలో జిల్లా బేస్‌బాల్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నిక చేసారు. జిల్లా బేస్‌బాల్ సంఘం అధ్యక్షుడిగా చక్రం షబ్బీర్,ఉపాధ్యక్షుడిగా పెద్దిరెడ్డి,కార్యదర్శి సుబ్బయ్య, కోశాధికారిగా మల్లయ్య,ఈసీ సభ్యులుగా అబుబకర్, షాహిద్, అల్తాఫ్‌లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని వారు వివరించారు. అనంతరం జిల్లా నూతన కార్యవర్గాన్ని వివిధ పాఠశాలల వ్యాయామ సంచాలకులు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, వైసీపీ నాయకులు సన్మానించారు.

మోమిన్ మునీర్ భాషకు ఘన సన్మానం

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : రైతు సేవ సంఘం కార్యాలయంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనార్టీ సెల్ సెక్రెటరీగా నియమితులైన మోమిన్ మునీర్ భాష, ఆత్మకూరు రైతు సేవా సంఘం అధ్యక్షులు, వైఎస్ఆర్సిపి పట్టణ రైతు సంఘం అధ్యక్షులు భైరాపురం రహంతుల్లా, కృషి పండ్ల తోటల సంఘం అధ్యక్షులు హాజీ బైరాపురం షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో సన్మానించారు. వైఎస్ఆర్సిపి నాయకుడుగా, రైతు సేవ సంఘం గౌరవ అధ్యక్షుడుగా ఉన్న మోమీన్ మునీర్ భాషను రాష్ట్ర వైఎస్ఆర్సిపి మైనార్టీ సెల్ సెక్రటరీగా నియమించిన వైఎస్ఆర్సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఈ పదవి ఇప్పించిన శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. రాబోయే రోజుల్లో మోమిన్ మునీర్ భాష మరిన్ని పదవులు అలంకరించాలని కోరారు. రైతులు టైగర్ బాబు, రాజమద్ ఇబ్రహీం, ఉమర్ అలీ నిజాముద్దీన్, ముసలముడు గు రసూల్, బెజ్జం నబీసా, రఫీక్, ఎం.నజుముద్దీన్, రాజమద్ గారి ఆమాదా, మోమిన్ ఇస్సు, కవ్వా ఖాదర్, వైయస్సార్ భాష, సుకురు కలీముల్లా, ముమ్మని ఇబ్రహీం, బైరాపురం అక్బరుద్దీన,రహమత్ ఖాన్, రైతులు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.